# సందరెల్లి సుందరం

మధ్యయుగాలలో వీరశైవం వర్ధిల్లిన నేల తెలంగాణ. కాకతీయుల ఆదరణతో ప్రసిద్ధమైన శైవ క్షేత్రాలలో అద్భుతమైన శివాలయాల నిర్మాణం జరిగింది. కాకతీయ వాస్తు శిల్పకళకు మచ్చుతుకనగా నిలిచే ఆలయాల్లో చంద్రవెల్లి (సందరెల్లి) ఆలయం ఒకటి. రాణి రుద్రమ గురువు విశ్వేశ్వర పండితుడు ఈ త్రికూటాలయాన్ని నిర్మించాడు. శైవారాధకులతోపాటు శిల్పకళారాధకులనూ ఆకర్షిస్తున్న ఈ ఆలయం మంథని పట్టణానికి 12 కిలోమీటర్ల దూరంలోని ఖమ్మంపల్లిలో ఉంది.

అనుమల్ల గంగాధర్

